# కొత్త రచయితలు

## లవ్ స్టోరీ

## దివ్య

"ప్రేమించే ప్రతి మనిషి కవి అవుతాడు" అన్నాడో మహనీయుడు. నా జీవితంలోకి 'దివ్య' అనే ఓ అందమైన అమ్మాయి ప్రవేశించకపోతే, నేను రచయిత అయి వుండేవాణ్ణి కాదేమో అనిపిస్తుంది. 'దివ్య' అంటే పదవ తరగతో, ఇంటర్మీడియెటో చదివే అమ్మాయే కాదు, నాతోపాటు మా ఆఫీసులో టైపిస్టుగా పనిచేసే అమ్మాయి.

దివ్య ఐదడుగుల నాలుగంగుళాల ఎత్తుంటుంది. ముట్టుకుంటే మాసిపోయేలా, గిల్లితే పాలు గారేలా, చిదిమితే దీపం పెట్టుకొనేలా - చారడేసి కళ్లతో, బ్యూటీ స్పాట్‌తో పుట్టించిన బ్రహ్మకే ప్రేమ పుట్టేలా, చూసిన మగవాళ్ళు సైతం 'గుండెకాయలు' కోసేసుకొనేలా, వాళ్ళ కళ్ళలోను - కలలలోనూ కాపురం పెట్టేసి - ఆ మానవులకు నిద్రహారాలు 'హోల్ సేల్'గా కరువుచేసేసి - ఎండ, వాన, చలిలో సైతం తన గురించే పిచ్చిగా పడిగాపులు పడేలా చేసేంత అందమైన అందం, సౌందర్యం ఆమెది. దివ్య అందం, సౌందర్యం మీద కథలు, కవిత్వం వ్రాసి పెద్ద నవలా రచయితలు, సినిమా కవులూ అయిన వారు మా ఊళ్ళోనే కొందరున్నారు. అందులో చిన్న కథా రచయిత, కవి అయిన నేనొక్కణ్ణి.

నేను కాలేజి రోజుల్లో ప్రతిరోజు మా ఇంటి నుండి 'హోండా' మీదనే కాలేజీకి వెళ్ళేవాడిని. దురదృష్టవశాత్తు ఓ రోజు 'హోండా' ట్రబులిచ్చింది. ఇక కాలేజికి నడిచి వెళ్ళడం సాధ్యపడదు కాబట్టి సిటీ బస్సు కోసం నేరుగా 'బస్‌షెల్టర్' వైపుకు నడిచాను.

పది నిముషాల్లో 'బస్‌షెల్టర్' రానే వచ్చింది. షెల్టర్ జనంతో నిండిపోయి వుంది. రోడ్డుమీద వాహనాలు వేగంగా తిరుగుతూనే వున్నాయి.

అందులో కొన్ని సిటీ బస్సులు ఆగినట్టూ ఆగి వెళ్ళుతున్నాయి. ఇంకొన్ని ఆగకుండానే వెళ్ళుతున్నాయి. మరి కొన్ని జనాన్ని ఎక్కించుకోవడం, దించుకోవడం చేస్తున్నాయి. కానీ కాలేజికి వెళ్ళే బస్సు మాత్రం రాలేదు. చేతి గడియారం వైపోసారి చూసుకున్నాను. సమయం తొమ్మిదిగంటల నలభై నిముషాలు.

"ఓ...మై...గాడ్! కాలేజికి వెళ్ళడానికి కేవలం ఇరవై నిముషాలు మాత్రమే" అని మనసులో అనుకొని సతమతమౌతున్న సమయంలో -

"హల్లో!" అని ఆడగొంతు వినిపించేసరికి చటుక్కున అదిరిపడ్డాను నేను.

"హల్లో మిమ్మల్నే!" ఈసారి ఇంకొంచెం గట్టిగా. తల గిర్రున తిరిగినట్లైంది. ఈసారి అదిరిపడడమే కాదు, గుండె ఝల్లుమంది కూడా. శరీరం వణికింది. ఊపిరీ ఆగిపోయింది.

నన్ను పలుకరించిన అమ్మాయి దగ్గరకు వచ్చి నిలబడడంతో రెప్ప వేయడం, గుటక వేయడం, ఊపిరి పీల్చడం మరచిపోయాను ఓ నిమిషం పాటు. అబ్బా! ఎవరీ 'స్టన్నింగ్ బ్యూటీ!' బోడెరెక్, బ్రూషీల్డ్, సబాటినీ, పామెల్లా బోర్డెస్, సోనమ్, పూజాభట్, శ్రీదేవి, మాలాశ్రీ వీళ్ళందరినీ తలదన్నే అప్సరసా! అనుకొని చిరునవ్వులు చిందిస్తున్న ఆమె ఎర్రటి పెదాలవైపు నుంచి చూపులు తిప్పుకోలేకపోయాను.

"ఏంటీ! పలుకరించగానే అలా అవాక్కైపోయారు" అంది ఆమె.

లయతప్పిన గుండెను చిక్కబట్టుకొని "అబ్బే! ఏం లేదండీ!" అన్నాను.

"నేనెవర్నో మీకు తెలుసా!" అంది.

"మీరెవరో నాకు గుర్తుకు రావడం లేదు. మీ పేరేంటీ!" అన్నాను తడబడిపోతూ.

"మీ క్లాస్‌మేట్ 'దివ్య'ని" అంది.

"వాట్! మీరు నాక్లాస్‌మేటా" అన్నాను ఆశ్చర్యపోతూ.

"ఎంత ముచ్చటైన పేరు! పేరుకు తగ్గట్టుగానే అచ్చం సినిమా హీరోయిన్ 'దివ్యభారతి' అందం ఉట్టి పడుతుంది" అని మనసులో అనుకున్నాను.

"ఈ రోజేంటీ! బస్సు ప్రయాణం! రోజూ కాలేజికి 'హోండా' మీదనే వచ్చేవారుగా" అంది దివ్య.

"హోండా ట్రబులిచ్చిందండీ" అన్నాను.

అంతలో 'పానకంలో పుడకలా' మా కాలేజి సిటీ బస్సొకటి 'షెల్టర్' దగ్గరకు వచ్చి మా మాటలకు అంతరాయం కలిగించింది.

వెంటనే దివ్య, నేను కలిసి బస్సులోకి ఎక్కాము. బస్సు రద్దీగా వుండడంతో ఇద్దరికీ నిలబడడం తప్పలేదు. బస్సు నెమ్మదిగా ముందుకు సాగిపోతూ వేగం పుంజుకుంది.

పదిహేను నిముషాలలో మా కాలేజి వచ్చేసింది. ఇద్దరం బస్సు దిగి మా క్లాస్‌రూం వైపుకు నడుచుకుంటూ వెళ్ళాము. అప్పటికే మా ఎకనమిక్స్ లెక్చరర్ మన దేశ ఆర్థిక పరిస్థితిగురించి సుత్తి దంచుతున్నాడు. అందరికీ ఆ క్లాసు బోర్ కొడుతున్నా, నాకు మాత్రం క్షణంలో కరిగిపోయినట్లైంది.

దివ్య నా వైపుకి తదేకంగా చూస్తూ "క్లాస్ బోర్ కొడుతుంది, బయటికెళ్ళి మాట్లాడుకుందాం రా" అన్నట్టుగా వోర చూపులతో చూస్తోంది. ఆ చూపులు, చిరునవ్వులూ చిలిపితనాలూ నన్ను ఎంతగానో ఆకట్టుకున్నాయి. మళ్ళీ ఇలాంటి చూపులు, చిరునవ్వులు ఈ జన్మలో చూడలేనన్న భ్రమలో పడి తేరుకోలేకపోయాను.

కాలేజి వదలి ఇంటికొచ్చినా, నాలో ఆమె చూపులూ చిరునవ్వులు మెదులుతూనే వున్నాయి. సాయంత్రం కూడా అంతా 'దివ్య' ధ్యానంలోనే వుండిపోయాను. ఇంత వరకు ఇంత పెద్ద కాలేజిలో మంచి, మంచి 'పర్సనాలిటీ' గల అమ్మాయిలున్నా, ఏనాడూ ఎవరి గురించీ ఇలా ఆలోచించనే లేదు. రాత్రి మా అమ్మ ఎంత కోప్పడుతున్నా, అన్నం సరిగ్గా తినలేకపోయాను. పుస్తకం చేతబట్టు

కోరమాండల్ సిమెంట్స్ లిమిటెడ్ వారి భీమ సిమెంట్

కొని పరధ్యానంగా ఏదో ఆలోచిస్తూ మంచం మీద అట్లాగే పడుకుండి పోయాను.

గది తలుపు చప్పుడు వినిపించేసరికి చటుక్కున మెలకువ వచ్చింది. మంచం మీద నుంచి లేచి నెమ్మదిగా అడుగులేసుకుంటూ తలుపు దగ్గరికెళ్ళి తెరిచి చూశాను.

ఎదురుగా 'దివ్య' కనిపించేసరికి నాకు పట్టరాని సంతోషం కలిగింది. గులాబీరంగు చీర, రవికలో, గాలికి ఎగురుతున్న తలంటు పోసుకున్న ముంగురులతో 'బ్యూటీ క్వీన్'లా వెలిగిపోతుందామె. ఆమె అందాన్ని చూడలేక అమాంతం కౌగిట్లోకి బంధించాను. చుట్టూ చుట్టుకున్న నా చేతుల స్పర్శకు ఆమె తనువు పులకరించి 'ఏదో కావాలి' అన్నట్టుగా ఆర్తిగా నా ముఖంలోకి చూసింది. ఆమె నుదటిపై ముద్దులతో నింపేసి, ఆమెను మంచం మీదకు తోసేసి, ఆక్రమించుకొని అటూ, ఇటూ దొర్లుతూ మంచం మీద నుంచి దబ్‌మని క్రిందికి పడ్డాను. చటుక్కున మెలకువ వచ్చి దిగ్గున లేచి కూర్చున్నాను. అదంతా ఒక కల అంటే నమ్మబుద్ధి కావడం లేదు. ఇంకా నిజమన్న భ్రాంతిలోనే వుండి పోయాను.

"ఛీ...ఛీ! అందమైన బంగారం లాంటి కల నాశనమైపోయిందంటూ" విసుక్కున్నాను.

వారం రోజుల్లో ఒకే క్లాసు అయినందువల్ల, ఆమె కాస్తంత ఆలస్యంగా కాలేజీలో చేరడం వల్ల నాతో నోట్సు తీసుకోవడం ద్వారా, మా మధ్య స్నేహం, చనువు ఎక్కువయ్యాయి. ఇద్దరం ఒకరొకర్ని విడిచి ఒక్క క్షణం కూడా వుండలేకపోయేవాళ్ళం. రోజుకు ఒక్కసారైనా 'దివ్య' ముఖాన్ని చూడకపోతే ఆ రోజు నాకు నిద్రాహారాలు లేనట్టే. ఆమె ఆలోచనలతో పిచ్చివాడైపోయాను. కూర్చున్నా, నిల్చున్నా, పడుకున్నా నా కళ్లలో ఎప్పుడూ ఆమె అందమే మెదిలేది.

ఆమె అందమే నాలో కవిత్వమై, నాలో ఎన్నో కవిత్వాలు, కావ్యాలు ఉద్భవించాయి. నా మనసులో మనసై, భావనలో భావనై, కవిత్వంలో కవితై ఎన్నో గొప్ప, గొప్ప రచనలు, కవిత్వాలు వ్రాయించింది. నాలో వెదజల్లే ప్రేమ కవిత్వాలను గురించి 'దివ్య'కు ప్రేమలేఖ ద్వారా తెలపాలని నా మనసు ఆరాటపడింది.

అనుకూలమైన సమయం చూసుకొని 'దివ్య'కు ఓ 'ప్రేమలేఖ'ను అందించాను. ఆమె నా వైపుకేసి దీర్ఘంగా చూసింది. భయపడ్డాను నేను. తర్వాత నవ్వుతూనే వెళ్ళిపోయింది దివ్య. అప్పుడు నాలో కోరికలు సెలయేరై ప్రవహించాయి. ఆ ప్రేమలేఖ ఇలా ...

ప్రియమైన ప్రాణసఖికి,

నేను ఊహ తెలిసినప్పటి నుండి ప్రేమకి అర్థం, ప్రేమ పరమార్థం ద్యోతకమైనది. తొలి చూపులోనే వేయి ఉషస్సుల వెలుగు నిండిన నీ రూపం అతి సుందరం. నీ నడకలోని ప్రతి అడుగు, నా మనసు మైమరపించే వెన్నెల విరిజాజి అడుగు. ప్రతి రోజు నీతో కలిసి కాలేజీకి వెళ్ళడం నిత్యకృత్యమైంది. నిన్ను చూడక మునుపు ప్రేమంటే ఏమో, ఎలా వుంటుందో, ఏ విధంగా పుడుతుందో అనే శేష ప్రశ్నలకు నీ రాక, పరిచయం నాకొక చక్కని జవాబుగా, పరిష్కారంగా తోచింది.

"మనిషికి తోడు నీడ ఓ మనసు" — "మగవాడికి చేదోడు వాదోడుగా ఓ ఆడది" అని ఏదో బంధంలేని బ్రతుకు వ్యర్థం అని నిన్ను కలిశాక తెలిసింది. నీ క్రీగంటి చూపుల చాటున దాగిన ఆవేదన, ఆర్ద్రత, నీ మనసులోని నిర్మలత, నీ మాటలోని పులకరింత, నీ నడవడిలోని పవిత్రత నన్నెంతో ఆకర్షించాయి. "కలనైనా నిజం చేసే కళ్ళు" కష్టాలనైనా ఆనందంగా భావించే నీ చిరునవ్వు. ఎంతటి విషాదాన్నైనా తట్టుకొనే నీ ఆత్మ విశ్వాసం, అవమానాలను సైతం అవలీలగా జయించే నీ మనో నిబ్బరం - ఇలలో స్వర్గం చూపే నీ విశాల హృదయపీఠం" నన్ను మంత్రింపచేసిన, నీలో వున్న నేను మెచ్చిన, నాకు నచ్చిన నీ గుణ విశేషాలు.

నేను నిన్ను మనసా-వాచ-కర్మణా త్రికర్ణ శుద్ధిగా ప్రేమిస్తున్నాను. నిన్ను చూడక ఒక్క క్షణం, నీతో మాట్లాడకుండా ఒక్క నిమిషం, నీవు కనిపించలేదన్న ఊహను ఓ ఘడియ కూడా తట్టుకోలేను. నీవు ఒక్క రోజు కాలేజికి రాలేదని తెలిసి, లోకమంతా చీకటిగా తోచింది. అసలు మనసు దాని స్థానంలో అదీ లేదు. దానికి కారణం నీవని, ఒకరి నొకరు మరిచిపోకుండా వుండేటట్లు చేసే మహత్తర శక్తి 'ప్రేమ'లో వుందని గ్రహించాను. ఆకలి, దప్పిక, నిద్ర, భయం, మోసం తెలియనిదే 'ప్రేమ'.

నిన్ను నేను దేవతగా ఆరాధించాను, ప్రేయసిగా ప్రేమించుచున్నాను. నా ప్రేమను అర్థం చేసుకొనే సహృదయం, సంస్కారం నీలో కలదని నా విశ్వాశం. నింగిలోని చంద్రుడే కన్నుకొట్టే నీ అపురూపమైన అందం "కాళిదాసుకి, కాళికాదేవి ప్రత్యక్షమై నాలుకపై కవితాక్షరాలు వ్రాసినట్లు" నీవు నాకు ప్రత్యక్షమై నాలుకపై కవితాక్షరాలు వ్రాసి, నాతో ఎన్నో గొప్ప గొప్ప కవిత్వాలు, కావ్యాలు, రచనలు వ్రాయించి, మనిషిగా వున్న నన్ను నీ ప్రేమ "ప్రేమైకజీవి"గా, 'భావకవి'గా మార్చివేసింది.

ఓ చెలీ ఓ సఖీ
ఇలలో వెలసిన జాబిలి
కలనే నిజం చేసే ఆమని
మదినే మరపించే కోమలి
ప్రేమ ఎరుగని మనసునే
అనురాగ అమృతం కురిపించిన
మరవాలన్న మరవలేని నేస్తమా!
బ్రతుకున వెలిగే మనుగడ
దీపమా!

ఇట్లు
ప్రేమించిన నీ ప్రియుడు.

అని రాశాను. నా ప్రేమలేఖకు బదులు కోసం ఎదురుచూస్తూన్న సమయంలో 'దివ్య' సిగ్గుతో వచ్చి ఒక ప్రేమలేఖను నా చేతి కందించి వెళ్ళిపోయింది. ఆ ప్రేమలేఖలో ఇలా వుంది.

నా ప్రియమైన ప్రేమకవిగారూ!,

మీ ప్రేమ లేఖను చదవగానే నేను మంత్రముగ్ధురాలిని అయ్యాను. మీలో ఇంత రచన, కవిత్వం వుందని నేను ఏనాడూ ఊహించనే లేదు. మీరు వ్రాసిన ప్రేమలేఖను మళ్ళీ మళ్ళీ చదవాలనిపిస్తుంది. నీ 'లేఖ'ను చదువుతున్నంత సేపు మైమరపించ చేసి, ఆనందలోకాలలో నన్ను విహరింపచేసింది. నాలో ఏదో పట్టరాని ఆనందం, సంతోషం కలిగింది. నా మదిలో అనురాగపు చిరుజల్లుగా, మమతల మంచు చినుకుగా నా మనసును ఆకట్టుకొని, ఏదో తెలియని ఆకర్షణ కలిగి నా మనసును దోచేసింది. మీ లాంటి రచనలు, కవితలు వ్రాసే వారంటే నాకు ఎంతో మక్కువ. ఎన్నాళ్ళుంచో కలలు కంటున్న నాకు మీలాంటి మంచి రచయిత దొరకడం నా అదృష్టం అనుకోవాలి. మీరు నన్ను భాగస్వామిగా అంగీకరిస్తున్నారంటే, అంతకంటే అదృష్టమా; మీరు 'ఒ.కే' అంటే నేను 'ఒ.కే'నే. నేను మిమ్మల్ని గాఢంగా ప్రేమిస్తున్నాను. 'ఐ లవ్ యు'.

ఇట్లు
మీ 'దివ్య'

కోరమాండల్
సిమెంట్స్ లిమిటెడ్ వారి భీమ సిమెంట్

ఇలా మా ప్రేమలేఖల ద్వారా, మా ప్రేమ మరింత దృఢమైంది. ఇద్దరం ఒకరు నొకరు విడిచి వుండేవాళ్ళం కాదు. కాలేజీకి వెళ్ళినా, సినిమా కెళ్ళినా, బజారు కెళ్ళినా, గుడి కెళ్ళినా ఇద్దరం కలిసే వెళ్ళేవాళ్ళం. మా మధ్య ప్రేమ, చనువు ఎక్కువై చివరికి 'పెళ్ళి' దాకా వచ్చింది. ఇద్దరం ఒకరునొకరు పెళ్ళి చేసుకుంటామని దేవునిపై ప్రమాణాలు కూడా చేసుకున్నాము.

"తల రాత వ్రాసి వున్నవారికి అదృష్ట దేవతే తనంతట తానే వెదుక్కుంటూ వస్తుందన్నట్టు" మా అదృష్టానికి ఓ ప్రైవేటు సంస్థలో 'దివ్య'కు టైపిస్టుగానూ, నాకు పర్సనల్ సెక్రటరీగానూ ఉద్యోగాలొచ్చాయి. ఇక మిగిలింది మా 'పెళ్ళి' మాత్రమే. అలా 'బస్ షెల్టర్'లో పరిచయం అయిన మా ప్రేమ, మా యిద్దరి భారీ శ్రమ కష్టాలతో పెద్దలను అంగీకరింపచేసుకోవడం నుంచి పెద్దలే మా పెళ్ళి నిర్ణయం తీసుకునేటట్లు మా ప్రేమను మలచుకున్నాం.

మా ప్రేమను పెళ్ళి వరకూ తీసుకెళ్ళి విజయం చేసుకోగలమో, లేదోననే భయం కలిగింది. ఎందుకంటే మా ఇద్దరిది ఒకే కులం కాదు కాబట్టే. ఎలాగో పెద్ద వాళ్ళ కాళ్ళో, చేతులో పట్టుకొని, వేడుకొని మా ప్రేమకు ఎలాంటి అపజయం జరగకుండా చూసుకొని మా ప్రేమను విజయవంతం చేసుకొని ఘనంగా 'పెళ్ళి' జరుపుకునేందుకు అవకాశం వచ్చినందుకు ప్రస్తుతం ఇద్దరం ఆనందిస్తున్నాము.

● ● ● ●


<u>రచయిత చిరునామా</u>

పి. రాముడు (B.Sc.,),
హెబ్బటం (P.O.),
(వయా) ఆదోని,
కర్నూల్ (జిల్లా) A.P.
Pin Code:518308.


